మొదటి పేజీ తరువాయిలు

నటి కస్తూరికి మద్రాస్ హైకోర్టు షాక్

ఆనంద్ వెంకటేశ్ నేతృత్వంలోని ఏకసభ్య ధర్మాసనం విచారణ జరిపింది. ఆమె దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను ధర్మాసనం కొట్టివేసింది. ఈ నెల 3న చెన్నైలో జరిగిన ఓ కార్యక్రమంలో నటి కస్తూరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమిళ రాజులకు సేవ చేసుకునేందుకు వచ్చిన వారే తెలుగువారంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. 300 సంవత్సరాల కిందట ఒక రాజు వద్ద అంతఃపుర మహిళలకు సేవ చేసేందుకు వచ్చిన తెలుగు వారు.. ప్రస్తుతం మాది తమిళ జాతి అంటుంటే.. మరి ఎప్పుడో ఇక్కడకు వచ్చిన బ్రాహ్మణులను తమిళులు కాదని చెప్పేందుకు మీరెవరంటూ ద్రవిడ సిద్ధాంత వాదులపై మండిపడ్డారు. ఇతరుల ఆస్తులను లూటీ చేయవద్దని.. ఇతరుల భార్యలపై మోజుపడొద్దని, ఒకరికంటే ఎక్కువ మంది భార్యలను చేసుకోవద్దని బ్రాహ్మణులు చెబుతుండడంతోనే తమిళనాడులో వారికి వ్యతిరేకంగా ప్రచారం జరుగుతోందని కస్తూరి విమర్శించారు. ఈ వ్యాఖ్యలు వివాదాస్పదం కావడంతో కస్తూరి బహిరంగ క్షమాపణలు చెప్పారు. తాను తెలుగువారిపై ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదని చెప్పుకొచ్చారు. ఈ వ్యాఖ్యలపై తెలుగు సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఆమెపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. చెన్నై ఎగ్మోర్‌లోని తెలుగు సంఘం పోలీసులకు ఫిర్యాదు చేసింది. దాంతో కస్తూరిపై పోలీసులు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. కేసులో విచారించేందుకు సమన్లు ఇచ్చేందుకు పోలీసులు ఆమె ఇంటికి వెళ్లారు. ఫోన్ చేయడంతో స్విచ్ఛాఫ్ ఉండడంతో పరారీలో ఉన్నట్లుగా పోలీసులు పేర్కొన్నారు. ఈ క్రమంలో ఆమె అరెస్టు నుంచి తప్పించుకునేందుకు మద్రాస్ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్టు తిరస్కరించింది. కస్తూరి గతంలోనూ గతంలోనూ వివాదాస్పద వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచారు. ఆమె తాను నటించిన సినిమాల కన్నా.. ఏదో అంశంపై ఆమె చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమవుతూ ఉంటాయి.

అధికారం కోసం కాంగ్రెస్ సమాజాన్ని విభజించే యత్నం

వ్యతిరేకం. గతంలో రిజర్వేషన్ల పట్ల కాంగ్రెస్ తీరుకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతున్నాయి. వాటిని ఒక్కసారి పరిశీలిస్తే ఆ పార్టీ అసలు ఆలోచన ఏంటో అవగతం అవుతుంది. నాటి నుంచి నేటి వరకు వారిలో ఎలాంటి మార్పు రాలేదు" అని ఆరోపించారు. "జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370ని పునరుద్ధరించేందుకు కాంగ్రెస్ దాని మిత్రపక్షాలు పథకం రచిస్తున్నాయి. ఆ ప్రాంతానికి ప్రత్యేక రాజ్యాంగాన్ని ఏర్పాటు చేసేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయి. పాకిస్థాన్ భాష మాట్లాడే కాంగ్రెస్.. దాని మిత్రపక్షాలకు మహారాష్ట్ర ప్రజలు మద్దతు ఇస్తారా..?ఎప్పటికీ భారత్‌లో కశ్మీర్ భాగమే. మన రాజ్యాంగమే అక్కడ కూడా అమలు అవుతోంది" అని మోదీ అన్నారు. మహారాష్ట్రలోని మహాయుతి ప్రభుత్వం.. ఔరంగాబాద్ పేరును ఛత్రపతి శంభాజీనగర్‌గా మార్చిందన్నారు. దీంతో బాల్ ఠాక్రే కోరికను మహాయుతి సర్కారు నెరవేర్చిందని వ్యాఖ్యానించారు.

20న సీఎం రేవంత్ రెడ్డి వేములవాడ పర్యటన

చేయనున్నారు. కార్యక్రమాలు ఆధార బాదరా గా కాకుండా శాస్త్రోక్తంగా చేయాలని దేవాదాయ శాఖ అధికారులకు వేధపడింతులకు సూచించారు. ముఖ్యమంత్రి వేములవాడ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొంటున్న నేపథ్యంలో భద్రతా చర్యలపై పోలీసులతో చర్చించాలని జిల్లా కలెక్టర్ కి ఆదేశించారు.సమావేశంలో దేవాలయ మాస్టర్ ప్లాన్, అభివృద్ధి వేధపాఠశాల ఆలయ భూసేకరణ పై చర్చించారు. వేములవాడ దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలి. వేములవాడ నిత్యాన్నదాన సత్రం 10 వేల మంది చేసేలా ప్రణాళిక, నిత్యాన్నదాన సత్రం భవనం మంజూరు చేసి ముఖ్యమంత్రి చేత ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తామన్నారు. వేములవాడ దేవాలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రూమ్స్ నిత్యాన్నదానం అందరికీ అందాలన్నారు .

రైతుల ముసుగులో గులాబీ గుండాల అరాచకం

జరిగినట్లుగానే ..రేపు రాజకీయ నాయకులు, ప్రజలపై దాడి జరిగితే ప్రభుత్వం ఉపేక్షించదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. వికారాబాద్ జిల్లాకు ఫస్ట్ మేజిస్ట్రేట్‌గా ఉన్న కలెక్టర్‌పైనే హత్యాయత్నం చేయడానికి కుట్ర పన్నారని ఆరోపించారు. అధికారుల మీద దాడి జరగడం మనమీద మనం దాడి చేసుకునట్లేనని అన్నారు. ఏం తప్పుచేశారని ఆనాడు ఖమ్మంలో మిర్చి రైతులకు సంకెళ్లు వేసి జైల్లో పెట్టారని ప్రశ్నించారు. మల్లన్నసాగర్‌లో రైతులను దేశద్రోహులుగా చిత్రీకరించారని ఆరోపించారు. పిల్లా, పాపా, ముసలి అనే తేడా లేకుండా రాత్రికి రాత్రి వారిని అరెస్ట్ చేసి సంకెళ్లు వేసిన సంగతి మరిచారా అని ప్రశ్నించారు. కేటీఆర్ నియోజకవర్గం సిరిసిల్లలో దళితులకు బేడీలు వేసిన సంగతి మరిచిపోయారా అని నిలదీశారు. లగచర్లలో ఆ పరిస్థితి లేదు కదా అని మంత్ర పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రశ్నించారు.

భారీగా ఐఏఎస్‌ల బదిలీలు

ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యదర్శిగా అనితా రామచంద్రన్‌ను బదిలీ చేశారు. జీ హెచ్ఎంసీ కమిషనర్‌గా ఇలంబర్తికి పూర్తిస్థాయి బాధ్యతలు అప్పగించగా. దేవాదాయ శాఖ కమిషనర్‌గా శ్రీధర్‌కు అదనపు బాధ్యతలు అప్పగించింది. ఎక్సైజ్ శాఖ డైరెక్టర్‌గా సీహెచ్ హరికిరణ్, ట్రాన్స్ కో సీఎండీగా డి కృష్ణ భాస్కర్‌ను నియమించింది. ఆరోగ్య శ్రీ ట్రస్టు సీఈఓగా శివశంకర్, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి డైరెక్టర్‌గా సృజన, ఇంటర్ బోర్డు కార్యదర్శిగా ఎస్ కృష్ణ ఆదిత్యను ప్రభుత్వం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

స్మితకు ప్రాధాన్యం

నాటి సీఎం కేసీఆర్ హయాంలో కీలక అధికారిణిగా వ్యవహరించిన స్మితా సబర్వాల్‌పై రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొంత కక్షపూరితంగా వ్యవహరించింది. ఉద్దేశపూర్వకంగా బదిలీల్లో అప్రాధాన్య పదవి ఇచ్చారు. ఆర్థిక సంఘం సభ్య కార్యదర్శిగా స్మితను బదిలీ చేసినా ఆమె ఎలాంటి అసంతృప్తి లేకుండా తన పని తాను చేసుకుంటూ వెళ్తున్నారు. అయితే స్మిత కన్నా తక్కువ క్యాడర్ కలిగిన ఆమ్రపాలి కాటాకు అమిత ప్రాధాన్యం ఇచ్చారు. ఆమెను జీహెచ్ఎంసీ కమిషనర్‌గా బదిలీ చేయగా.. ఇటీవల జరిగిన అనూహ్య పరిణామాలతో ఆమె ఆంధ్రప్రదేశ్‌కు బదిలీ అయ్యారు. స్మిత పనితీనం., ఆమె విలువ గుర్తించిన ప్రభుత్వం తాజాగా యువజన సర్వీసులు, పర్యాటక, సాంస్కృతిక శాఖ కార్యదర్శిగా స్మితను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు వెలువరించింది.

చట్టసభలకు పోటీచేసే వయసు తగ్గించాలి

(మొదటి పేజీ తరువాయి)

శాసనసభకు పోటీ చేయాలంటే 25 ఏళ్లు నిండాలనే నిబంధన ఉంది. ఓటు హక్కు పొందేందుకు వయోపరిమితి 21 సంవత్సరాల నుంచి 18ఏళ్లకు తగ్గించారు. కానీ, ఎన్నికల్లో శాసనసభకు పోటీ చేయడానికి 25 ఏళ్ల వయసు ఉండాలనే నిబంధనను మాత్రం సవరించలేదు. ఈ నిబంధనను కూడా సవరించుకుని .. 21 ఏళ్లు నిండిన వారు శాసనసభకు పోటీ చేసే అవకాశం కల్పిస్తూ చట్ట సవరణ చేయాలి. తద్వారా యువత చట్టసభల్లో ప్రాతినిధ్యం వహించేందుకు అవకాశం ఉంటుంది. 21 ఏళ్లు నిండిన వారు ఐఏఎస్, ఐపీఎస్‌లుగా పనిచేస్తున్నప్పుడు... 21 ఏళ్లు నిండిన వారు శాసనసభ్యులుగా కూడా రాణిస్తారని బలంగా నమ్ముతున్నా. మాక్ అసెంబ్లీ తీర్మానాల్లో ఈ అంశాన్ని కూడా చేర్చి రాష్ట్రపతి, ప్రధానమంత్రికి పంపించాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేస్తున్నా' అని రేవంత్‌రెడ్డి అన్నారు. ఇందులోభాగంగా మాట్లాడుతూ ఇలాంటి సమావేశాలు సమాజానికి చాలా అవసరం అని అన్నారు. అలాగే శాసన సభలో సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలు, సమాధానాలు... ఇతర అంశాలను విద్యార్థులు గమనించాలని సూచించారు. విపక్షాలు ప్రశ్నించడం, ప్రభుత్వాన్ని నిలదీయడం వారి బాధ్యతని గుర్తు చేశారు.లీడర్ ఆఫ్ ది హౌస్, లీడర్ ఆఫ్ ది అపొజిషన్ ఇద్దరికీ సమాన అవకాశాలు ఉంటాయని, సభను సమర్థవంతంగా నడిపే బాధ్యత స్పీకర్ పై ఉంటుందని అన్నారు. అలాగే విపక్షాలు ఆందోళన చేసినా ప్రభుత్వం సమన్వయంతో సభను నడిపించేలా చూడాలని కానీ దురదృష్టవశాత్తు ఈరోజుల్లో కొందరు సభను ఎలా వాయిదా వేయాలా అనే విధంగా చేస్తున్నారని అభిప్రాయం వ్యక్తం చేశారు. మాక్ అసెంబ్లీని స్ఫూర్తిదాయకంగా నిర్వహించిన మీ అందరినీ అభినందిస్తున్నానని అన్నారు. జవహర్ లాల్ నెహ్రూ ఎడ్యుకేషన్, అగ్రికల్చర్ రెవల్యూషన్ తీసుకొచ్చారని, వారి వల్లే మనకు సమాజంలో ఇవాళ అవకాశాలు వచ్చాయని ఈసందర్భంగా గుర్తు చేసుకున్నారు. దేశంలో నిర్బంధ విద్య అమలు చేసేందుకు సోనియా గాంధీ, మన్మోహన్ ఎంతో సింగ్ కృషి చేశారని 18 ఏళ్లకే యువతకు ఓటు హక్కును అందుబాటులోకి తీసుకొచ్చిన ఘనత రాజీవ్ గాంధీ గారిది అని ప్రశంసించారు. ఇక ఎన్నికల్లో శాసనసభకు పోటీ చేసేందుకు 25 ఏళ్ల వయసు నిబంధన ఉందని, 21 ఏళ్లు పూర్తి చేసుకున్న వారికి ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పిస్తే యువత రాజకీయాల్లోకి వచ్చే అవకాశం ఉంటుందని విద్యార్థులకి తెలిపారు. మాక్ అసెంబ్లీలో ఇలాంటి బిల్స్ ను పాస్ చేయడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్ కోసం ఎన్ని ఒడిదుడుకులైనా ఎదుర్కొంటాం

(మొదటి పేజీ తరువాయి)

ఆయన నిర్ణయాలతోనే నేడు భారతదేశం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది అని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చెప్పుకొచ్చారు. అలాగే, గుండు సూది కూడా ఉత్పత్తి చేయలేని దేశంలో పంచవర్ష ప్రణాళికలు అమలు చేసి.. రాకెట్లు తయారు చేసే స్థాయికి ఈ దేశాన్ని నెహ్రూ తీసుకు వెళ్లారని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చెప్పుకొచ్చారు. ప్రజలు జీవించడమే కాదు గౌరవప్రదమైన హక్కులు వారికి ఉండాలని మన తొలి ప్రధాని నెహ్రూ ఆలోచనలు చేశారు.. శాస్త్రీయ విద్య, ఉపాధి కల్పనకు ఐఐటీలు, ఎయిమ్స్ వంటి సంస్థలను స్థాపించుకున్నాం.. ఆధునిక దేవాలయాలు పిలుచుకునే బహులార్థక సార్థక ప్రాజెక్టులు ఆయన ఆలోచనలే.. కృష్ణానదిపై నాగార్జునసాగర్, గోదావరి నదిపై ఎస్సారెస్పీ ప్రాజెక్టులు నిర్మించి ఈ రాష్ట్రం మీదుగా రెండు జీవ నదులు పారించేందుకు చాచా నెహ్రూ పునాదులు వేశారని వెల్లడించారు. భిన్నత్వంలో ఏకత్వంతో ఈ దేశాన్ని నడిపారు.. అటు అమెరికా కూటమి ఇటు రష్యా కూటమికి దూరంగా అలీన విధానంతో సమదూరం పాటించి స్వతంత్రంగా వ్యవహరించి ప్రపంచ దృష్టిని మన తొలి ప్రధాని ఆకర్షించారు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పుకొచ్చారు.

రూ.5వేల కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు

ఎస్సీ స్టేడియంలో బాలల దినోత్సవంలో సిఎం రేవంత్

హైదరాబాద్, నవంబర్ 14 (నేటి మనదేశమ్ ప్రతినిధి): రూ.5వేల కోట్లతో రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మిస్తాం అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇటీవలే హాస్టల్ విద్యార్థులకు ఇచ్చే డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచామన్నారు. రాష్ట్రంలో గత పదేళ్లలో 5వేల పాఠశాలలు మూతపడ్డాయి. బడ్జెట్‌లో 7 శాతానికి పైగా నిధులు విద్యాశాఖకు కేటాయించాం. ఉపాధ్యాయుల సమస్యను పరిష్కరించాలని పదోన్నతులు ఇచ్చాం, బదిలీలు చేశాం. 11,062 టీచర్ పోస్టులు భర్తీ చేశాం. టీచర్ పోస్టుల భర్తీ ద్వారా విద్యపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని నిరూపించామని సీఎం తెలిపారు. ఈ క్రమంలో విద్యార్థుల కలలను నిజం చేయడమే తమ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం ప్రసంగించారు. 'రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి బాలల దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని అన్నారు. జవహర్‌లాల్ నెహ్రూ భారత తొలి ప్రధానే కాదు.. దేశాన్ని ప్రపంచం ముందు గొప్పగా చూపించిన నేత అని,. నవీన భారత రూపశిల్పి నెహ్రూ అన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. వర్సిటీలకు ఉపకులపతులను నియమించాం. విద్యా వ్యవస్థను బాగు చేసేందుకు విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేశాం. ప్రభుత్వ టీచర్లకు ఉన్న అర్హత ప్రైవేటు ఉపాధ్యాయులకు లేదు. అయినా పిల్లలను ప్రభుత్వ బడులకు పంపించడానికి ఇష్టపడట్లేదు. ప్రభుత్వ బడుల ప్రతిష్ట పెంచే బాధ్యత టీచర్లదే. ప్రజాప్రతినిధులు గ్రామాల్లో విద్యార్థులను కలిసి సమస్యలు తెలుసుకోవాలి. నవంబర్ 14 నుంచి డిసెంబర్ 7 వరకు విజయోత్సవాలు నిర్వహిస్తున్నాం. అనుకున్న విధంగా బాలల దినోత్సవం రోజున ఉత్సవాలు ప్రారంభించాం అన్నారు. అధికారులు జిల్లాల్లో రెండు రోజుల పాటు పాఠశాలలను పర్యవేక్షించాలి. విద్యార్థుల సమస్యలు తెలుసుకోవాలి. హాస్టల్ విద్యార్థులకు సన్నబియ్యంతో మంచి అన్నం పెట్టాలి. దొడ్డు బియ్యం, కుళ్లిన కూరగాయలతో భోజనం పెడితే ఊరుకునేది లేదన్నారు. హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టకపోతే జైలుకు పంపుతాం. గత సీఎంను ఏనాడైనా మీరు చూశారా మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులను ఏనాడైనా చూశారా? ఈ రోజు మీ రేవంత్ అన్న మీతో చేయి కలిపాడా.. లేదా? దేశానికి ఆదర్శంగా ఉంటామని.. ఎలాంటి చెడు వ్యసనాలకు బానిసలు కాబోమని విద్యార్థులు ప్రమాణం చేయాలని సీఎం కోరారు. ప్రభుత్వ హాస్టల్స్, గురుకులాల్లో ఇటీవల జరుగుతోన్న ఫుడ్ పాయిజన్ ఘటనలపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. విద్యార్థులు తినే ఆహారంలో కల్తీ జరుగుతోంది. విద్యార్థులు తినే భోజనంలో పురుగులు, బల్లులు వస్తున్నాయి. ఇక నుండి హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన ఆహారం పెట్టకపోతే జైలుకు పంపుతాం. విద్యార్థులకు గ్రీన్ ఛానెల్ ద్వారా కాస్మోటిక్ ఛార్జీలు ఇవ్వాలి. విద్యార్థులకు సన్నబియ్యంతో మంచి ఆహారం పెట్టాలి. ముఖ్యమంత్రి, మంత్రులు తినే సన్న బియ్యమే గురుకులాల విద్యార్థులకు భోజనం పెడుతున్నాం. ఎక్కడైనా విద్యార్థులకు దొడ్డు బియ్యం, కుళ్లిన కూరగాయలతో భోజనం పెడితే ఊరుకోం' అని సీఎం రేవంత్ రెడ్డి స్టాం÷-రగ్ వార్నింగ్ ఇచ్చారు. రాష్ట్రంలో 60 లక్షల మంది విద్యార్థులు ఉన్నారని.. ఈ విద్యార్థులే రాష్ట్ర భవిష్యత్ అన్నారు.

అధికారం కోల్పోవడంతో రెచ్చగొట్టే యత్నాలు

- ప్రభుత్వాన్ని కూల్చే కుట్రలో బిఆర్ఎస్ నేతలు
- డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క విమర్శలు

హైదరాబాద్, నవంబర్ 14 (నేటి మనదేశమ్ ప్రతినిధి): అధికారం కోల్పోయిన భారాస నేతలు ప్రజలను రెచ్చగొడుతున్నారని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క మండిపడ్డారు. లగచర్ల ఘటనతో వారి కుట్రలు బట్టబయలు అయ్యాయని అన్నారు. అధికారం లేకపోవడంతో తట్టుకోలేక పోతున్నారని మండిపడ్డారు.ఉన్న ప్రభుత్వాన్ని కూల్చడం పైనే ఆ పార్టీ దృష్టి పెట్టిందని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యం ఏంటో కేటీఆర్ చెప్పాలని భట్టి ప్రశ్నించారు. హైదరాబాద్‌లో మీడియాతో భట్టి మాట్లాడారు. 'నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడమే ప్రభుత్వ వైఫల్యమా అని నిలదీసారు. రైతు రుణమాఫీ చేయడం వైఫల్యమా అని నిలదీసారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పెట్టడం ప్రభుత్వ వైఫల్యమా? ఫార్మా క్లస్టర్స్ విస్తరణను వ్యతిరేకించడం బుద్ధి తక్కువ పని అన్నారు. కక్షపూరిత రాజకీయాలకు మేం వ్యతిరేకం అన్నారు. ప్రతిపక్షంగా భారాస తన పాత్ర పోషించిందా చెప్పాలని నిలదీశారు. కులగణన చేస్తామని మాట ఇచ్చాం. దాని ప్రకారం చేసి చూపిస్తున్నాం. ఇది విప్లవాత్మక నిర్ణయం.. రాష్ట్రాభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుంది. దేశానికి తెలంగాణ రోల్ మోడల్ కాబోతుంది. అన్ని అంశాలను దృష్టిలో పెట్టుకునే ప్రశ్నలు తయారు చేశాం అని భట్టి విక్రమార్క అన్నారు.

నాంపల్లి కోర్టులో భుజంగరావు లొంగుబాటు

హైదరాబాద్, నవంబర్ 14 (నేటి మనదేశమ్ ప్రతినిధి): ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న ఇంటెలిజెన్స్ మాజీ అదనపు ఎస్పీ భుజంగరావు గురువారం నాంపల్లి కోర్టులో లొంగిపోయారు. మధ్యంతర బెయిల్‌ను పొడిగించాలని కోరుతూ భుజంగరావు దాఖలు చేసిన పిటిషన్‌ను బుధవారం న్యాయస్థానం కొట్టివేసింది. గురువారం సాయంత్రం 4 గంటల్లోపు కోర్టులో హాజరు కావాలని ఆదేశించింది. గతంలో అనారోగ్య కారణాలతో భుజంగరావు మధ్యంతర బెయిల్ పొందారు. గురువారం దీని గడువు ముగిసింది. ఈ నేపథ్యంలో ఆయన నాంపల్లి కోర్టుకు హాజరయ్యారు.

విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

సంగారెడ్డి, నవంబర్ 14 (నేటి మనదేశమ్ ప్రతినిధి): ఇంటిగ్రేటెడ్ బాలికల వసతిగృహం భవనం పై నుంకి దూకి ఓవిద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. వివరాల్లోకి వెళ్తే.. సంగారెడ్డి జిల్లా నారాయఖేడ్‌లోని ఇంటిగ్రేటెడ్ బాలికల వసతిగృహంలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న మాధవి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. గమనించిన హాస్టల్ సిబ్బంది గాయపడిన మాధవిని చికిత్స నిమిత్తం నారాయణఖేడ్ ఏరియా దవాఖానకు తరలించారు. విద్యార్థిని తల్లిదండ్రులకు సమాచారమిచ్చారు.

లైఫ్ సైన్సెస్ కేంద్రంగా హైదరాబాద్

ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్, నవంబర్ 14 (నేటి మనదేశమ్ ప్రతినిధి): తెలంగాణ రాజధాని హైదరాబాద్ లైఫ్ సైన్స్‌కి హబ్‌గా మారిపోయిందని ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. లైఫ్ సైన్సెస్ సెక్టార్‌లో గత 10 నెలల్లో 140 ప్రాజెక్ట్స్ వచ్చాయని.. రూ.36000 కోట్ల ఇన్వెస్ట్మెంట్స్ తీసుకొచ్చామని తెలిపారు. దీనివల్ల 51,000ల మందికి ప్రత్యక్ష ఉపాధి, 1.5 లక్షల మందికి పరోక్షణగా ఉపాధి లభించనుందన్నారు. ప్రభుత్వం మారినా పథకాలను కొనసాగిస్తూ.. మరిన్ని ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నామని స్పష్టం చేశారు. జీనోమి వ్యాలీ థర్డ్ ఫేజ్‌లో భాగంగా రాష్ట్రానికి భారీ కంపెనీలు వస్తున్నాయని.. యూరోపియన్‌కి చెందిన క్రికా సంస్థ రూ.2000 కోట్లతో తమ ప్లాంట్‌ని ఏర్పాటుచేయబోతుందని తెలిపారు. దీని ద్వారా 2800 మందికి ఉద్యోగాలు రాబోతున్నాయని పేర్కొన్నారు. జీనోమి వ్యాలీలో ఏడాదికి 5 కోట్ల డెంగ్యూ వాక్సిన్‌లు ప్రొడ్యూస్ చేయబోతున్నారని వెల్లడించారు. వరల్డ్ లీడింగ్ బొయిటెక్నాలజీ కంపెనీ ఎపణ।ని కూడా తమ సెంటర్‌ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేయబోతుందని.. తద్వారా 3000 వేల మందికి ఉద్యోగావకాశాలు దక్కనున్నాయని తెలిపారు.

తెలంగాణలో 30 శాతం సర్వే కంప్లీట్ : మంత్రి పొన్నం

హైదరాబాద్, నవంబర్ 14 (నేటి మనదేశమ్ ప్రతినిధి): కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన మాటకు కట్టుబడి కులగణన సర్వేను చేపట్టుతుందని మంత్రి పొన్నం ప్రభా కర్ అన్నారు. ఇవాళ సిటీలోని ఎన్బీటీ నగర్ లోని జరుగుతున్న సర్వేను మేయర్ గద్వాల విజయలక్ష్మితో కలిసి పరిశీలించారు. ఇంటింటి సర్వేలో భాగంగా బంజారాహిల్స్లో మహమ్మ దనయీం అనే వ్యక్తి ఫ్యామిలీ సంబంధించిన వివరాలను మంత్రి పొన్నం స్వయంగా నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో జరుగుతున్న కులగణన సర్వే దేశానికే రోల్ మోడల్గా నిలుస్తుందన్నారు. ' ప్రజలందరూసర్వేను సహకరించాలి. గతంలో ఏ ప్రభు త్వం చేయని బృహత్తర కార్యక్రమాన్ని కాంగ్రెస్ సర్కార్ స్టార్ట్ చేసింది. అధికారులు తీసుకుం టున్న వివరాలను చాలా గోప్యంగా ఉంచుతాం. ఈ విషయంలో ఎవరు అందోళన చెందాల్సిన అవసరం లేదు. వెల్ఫేర్ స్కీంల్లో ఎలాంటి కోత ఉండదు. ప్రజల స్థితిగతుల్లో మార్పు తీసుకువ చ్చి ఆదర్శవంతమైన పాలన అందించేందుకు ప్రభుత్వం ఈ సర్వేను చేస్తుంది. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 30 శాతం సర్వేను కంప్లీట్ చేశాం. ఆఫీసర్లు స్పీడప్ చేస్తున్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో 4 లక్షల 50 వేలకు పైగా ఇండ్లల్లో సర్వే జరుగుతుంది. ఈ విషయంలో ప్రజలు కూడా సానుకూలంగా ఉన్నారు. ఎక్కడా ఇబ్బంది లేదు. ఎక్కడైనా ఇబ్బంది ఉండే అధికారులు జిల్లా కలెక్టర్ లను సంప్రదించాలి. మీ డౌట్స్ ను నివృత్తి చేసుకోవాలి.' అని పొన్నం అన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురషెట్టి, అడిషనల్ కమిషనర్ స్నేహ శబరిష్ తదితరులు పాల్గొన్నారు

గ్రూప్-4 ఫలితాలు విడుదల

హైదరాబాద్, నవంబర్ 14 (నేటి మనదేశమ్ ప్రతినిధి): తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-4 ఫలితాలను వెల్లడించింది. 8,084 మందితో కూడిన ప్రొవిజినల్ జాబితాను విడుదల చేసింది. 2022 డిసెంబర్ 1న ఇచ్చిన నోటిఫికేషన్‌లో భాగంగా 8,180 పోస్టులకు గాను 9,51,321 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నట్లు కమిషన్ పేర్కొంది. పలు దఫాల్లో ధ్రువపత్రాల పరిశీలన అనంతరం ఈరోజు ఫలితాలు వెల్లడించింది. పూర్తి వివరాల కోసం అధికారిక వెబ్‌సైట్ ను సందర్శించాలని సూచించింది.

కాంగ్రెస్ పాలనపై మావోయిస్టుల లేఖ

హామీలను మర్చి పాలనసాగిస్తుందని మండిపాటు

హైదరాబాద్, నవంబర్ 14 (నేటి మనదేశమ్ ప్రతినిధి): కాంగ్రెస్ సంవత్సర పాలనపై మావోయిస్టుల లేఖ రాయడం సంచలంగా మారింది. రేవంత్ రెడ్డి బుల్డోజర్ పాలనపై మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి జగన్ బహిరంగ లేఖను విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, కార్పోరేట్ల కోసం పనిచేస్తుందని మండిపడ్డారు.

SHRIRAM HOUSING FINANCE

శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

ప్రధాన కార్యాలయము: లెవెల్-3, వాకర్జ్ టవర్స్, ఈస్ట్‌వింగ్ సి-2 బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా(ఈస్ట్), ముంబాయి-400 051,
Tel : 0224241 0400, 022 4060 3100. **వెబ్‌సైట్ :** http://www.shriramhousing.in
రిజిస్టర్డ్ ఆఫీస్ : శ్రీనివాస టవర్, 1వ అంతస్తు, డోరు నెం.5, పాత నెం.11, 2వ లేను, సెనటోప్ రోడ్డు, అల్వార్‌పేట, టైనంపేట చెన్నై-600018.
జోనల్ కార్యాలయము : 3-6-199, 4వ అంతస్తు, కె. సమంతారెడ్డి ఎస్టేట్, హిమాయత్‌నగర్, హైదరాబాద్ - 500029.

అపెండిక్స్- IV-A [రూల్ 8(6)కు ఉన్న ప్రావిజన్ చూడండి] **స్థిర ఆస్తులను విక్రయించుట కొరకు నోటీస్**

సెక్యూరిటీకరణ మరియు ఆర్థిక ఆస్తుల పునర్నిర్మాణం మరియు భద్రతా వడ్డీ చట్టం, 2002 (పేర్కొన్న చట్టం) మరియు నియమం 8(6) సెక్యూరిటీవడ్డీ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాలు 2002 (పేర్కొన్న నియమాలు) అనుసరించి ఈ క్రింద వివరించిన స్థిర ఆస్తులను విక్రయించుట కొరకు ఈ-వేలం విక్రయ నోటీసు. సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకముగా రుణగ్రహీతలకు మరియు హామీదారులకు ఈ నోటీసు ద్వారా తెలియచేయునది ఏమనగా ఈ క్రింద వివరించబడిన ఆస్తులు శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి తనఖా పెట్టబడినవి/చార్జ్ చేబడినవి. శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి గారు సదరు ఆస్తులను భౌతికంగా స్వాధీనపరుచుకొన్నారు. కావున వాటిని **"ఉన్నవి ఉన్నట్లు", "ఎలా ఉంటే అలా"** మరియు **"అక్కడ ఏమి ఉన్నా గాని"** అనే పద్ధతిలో శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు పట్టికలో పేర్కొన్న సదరు రుణగ్రహీతలు మరియు హామీదారులు నుండి బాకీ ఉన్న సొమ్మును రికవరీ చేసుకొనుటకు **30-11-2024 న ఉ. 11.